రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, వాకిటి శ్రీహరి

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

నవాబ్‌పేట, డిసెంబర్ 5 : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, వాకిటి శ్రీహరి అన్నారు. నవాబ్‌పేట మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం మార్కెట్‌యార్డులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మార్కెట్ చైర్మన్‌గా హరలింగం, వైస్ చైర్మన్‌గా తులసీరాంనాయక్, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, జహీర్‌అక్తర్, వెంకటేశ్, రాంచంద్రయ్య, ఆంజనేయులు, భూపాల్‌రెడ్డి, వాసుయాదవ్, మల్లేశ్‌యాదవ్, అమరేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

జడ్చర్ల, డిసెంబర్ 5 : జడ్చర్ల మున్సిపాలిటీలోని మహిళా సంఘాల సభ్యుల రుణాలకు సంబంధించిన చెక్కులను గురువారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పంపిణీ చేశారు. చంద్రాగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విజేత పట్టణ మహిళా సమాఖ్య సంఘాలకు రూ.కోటీ 50లక్షల చెక్కును అందజేశారు.

భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 5 : పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బంగారు బాటలు వేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి రోజూ కళాశాలకు విద్యార్థులు హాజరయ్యేలాలా పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలన్నారు. నిత్యం చదువుతున్నారా.? లేదా అనే విషయాలను తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీఐఈవో కౌసజహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి..

పాలమూరు, డిసెంబర్ 5 : లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సింహగిరి లక్ష్మీనరహస్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శివ శక్తినగర్‌లోని శివాలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవానికి హాజరయ్యారు.

ఏం చేశారని విజయోత్సవాలు?

వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 5 : ఇప్పటివరకు ప్రజలకు ఏం చేశారని రైతు పండుగలు, విజయోత్సవాలు చేపడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం జిల్లా వ్యవసాయ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే ఏమీ పట్టనట్లు సర్కారు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటన్నారు. సుమారు రూ.40 వేల కోట్ల రుణమాఫీ అవసరం ఉండగా.. షరతులు, నిబంధనలతో కేవలం రూ.20వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకొన్నారని మండిపడ్డారు. ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి రుణవిముక్తి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా కింద రూ.15 వేలు వెంటనే ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, మహేశ్‌కుమార్ గౌడ్, దస్తప్ప, కాశప్ప, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

భూత్పూర్, డిసెంబర్ 5 : పట్టణంలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనతోపాటు పోచమ్మ, కర్రెమ్మ, ఆంజనేయస్వామి, మునిరంగస్వామి ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణగౌడ్, అశోక్‌గౌడ్, వెంకట్‌రాజు, రత్నయ్య, నర్సింహులు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

జనాభా విద్యపై సర్వే

నారాయణపేటరూరల్, డిసెంబర్ 5 : మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం 9, 10వ తరగతి విద్యార్థులకు జనాభా విద్యపై భావోద్వేగ మేధస్సుకు సంబంధించిన 40 అంశాలపై సర్వే నిర్వహించారు. ఎస్‌సీఆర్‌టీ ఆధ్వర్యంలో రీసోర్స్ పర్సన్ ఈడీ మధుసూదన్‌రావు సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోల సర్వేను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం భారతి, సైన్స్ అధికారి భానుప్రకాశ్ పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

మక్తల్, డిసెంబర్ 5 : మక్తల్ ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి గురువారం వినతిపత్రం అందజేశారు. 70మందికి పైగా డయాలసిస్ బాధితులు ఉన్నారని, ఏర్పాటు చేస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ దిగువ అస్తులను కొనుగోలు చేయదలిచారు: 1. శ్రీ శేరి శైలేందర్ రెడ్డి, తండ్రి: శ్రీ రాంరెడ్డికి చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్ద గల ఎక. 8.2100 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 95/2, 94లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290876)**. 2. శ్రీమతి పోతోస్ పటేల్ గీత, భర్త: శ్రీ దోమ తిరుపతి రెడ్డికి చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్దగల ఎక. 11.2200 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 95/2, 95/ఆ/3లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290879)**. 3. శ్రీ పోతోస్ పటేల్ హాదవ రెడ్డి, తండ్రి: శ్రీ శివరాం రెడ్డికి చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్దగల ఎక. 3.0000 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 98ఉ2, 98ఉ1 మరియు 98ఉఱ లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290874)**. 4. శ్రీ మల్లేపల్లి దామోదర్ రెడ్డి, తండ్రి: శ్రీ వెంకట్ రెడ్డికి చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్దగల ఎక. 9.2000 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 98ఉఇ, 98ఉ1, 98ఉ, 98ఉ2, 98ఇ, 98ఉఱ, 98ఉ3, 98ఉ3 మరియు 98ఉ1 లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290877)**. 5. శ్రీమతి కాట్కుర శారద, భర్త: శ్రీ కాట్కుర రాములుకు చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్ద గల ఎక. 5.0000 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 95/ఆ/3 మరియు 96లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290875)**. 6. శ్రీ శ్రీనివాస్ పుల్లారెడ్డి, తండ్రి: శ్రీ రాజు సురేష్ పవార్‌కి చెందిన చిట్యాల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట్ జిల్లా పద్దగల ఎక. 12.2000 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 96లో వ్యవసాయ భూమి యావత్తూ **(పట్టా పాస్‌బుక్ నెం. T01180290878)**.

ఎవరికైనా ఏదేని అభ్యంతరం/ బైబిల్ / క్లెయిమ్ / ప్రయోజనం కలిగి ఉన్నట్లో, వారు వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎలాంటి అభ్యంతరాలు అందనిచో నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణింపబడవు.

సం/- **దేవకర్. పి,** అడ్వకేట్
ఫ్లాట్ నెం. 180/P, రోడ్ నెం. 4, త్రిమూర్తి కాలనీ, మహేంద్రా హిల్స్, సికింద్రాబాద్-26, **ఫోన్:** (O) 27055585 / 27716501, (R) 27731757, 27735558, సెల్: 9849025380.

PUBLIC NOTICE

Notice is hereby given to General Public that our client is intending to purchase All that land parcel the land admeasuring Ac.00-24 gunts in survey no.301/AA Situated at Kethireddypally Village, Balanagar Mandal, Mahabubnagar District in the State of Telangana. North: Land in Survey No.300 of Sri Lakshmi Reddy South: National Highway No. 7(Old), 44(New) East : Remaining land in Survey No.301. West: Land in Survey No.301 of Dr. Ravinder Rao and the land admeasuring Ac.00-16 gunts in survey no. 301/AA /1 Situated at Kethireddypally Village, Balanagar Mandal, Mahabubnagar District in the State of Telangana. North: Land of Sri Lakshmi Reddy, South : Land of Dr Sri Ravinder Rao, East : Land of Sri Lakshmi Reddy, West : National Highway No. 44 Road from Kum Srilakshmi D/o K Sridhar Reddy. Anyperson having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

Sd/- **PRAVEEN KUMAR JAIN**
Advocate
H.No: 14-1-18, Near Police Station
Mangalhat, Hyderabad-500006.
Cell: 9851609064

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

నారాయణపేట గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

జడ్చర్లలో విద్యార్థులకు సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల, డిసెంబర్ 5 : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా నాణ్యమైన భోజనం అందించాలని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత అన్నారు. జడ్చర్లలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ తనిఖీ చేశారు. వంటగది, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నవనీత, రఘురాంగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మురళి, నర్సింహులు, దానిశ్, కొండల్, రామ్మోహన్, మసియొద్దీన్, హసీబ్, మహెమూద్, మతీన్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నారాయణపేటరూరల్, డిసెంబర్ 5 : గురుకుల పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ నేపథ్యంలో బీఆర్ఎస్‌వీ నాయకులు గురుకుల బాట పట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బీఆర్ఎస్‌వీ నాయకులు స్కూళ్లను తనిఖీ చేశారు. దామరగిద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్, మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ జూనియర్ కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. లేదంటే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి శివ, నాయకులు నరేశ్, మల్లేశ్, బసప్ప, వాయీద్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

జడ్చర్ల, డిసెంబర్ 5 : ఫ్రీ బస్సు స్కీం కారణంగా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన చేపట్టే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య గురువారం ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల వేల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

మాట్లాడుతున్న పిడమర్తి రవి

దేవరకద్ర, డిసెంబర్ 5 : జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. గురువారం అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచి ఏబీసీడీలుగా వర్గీకరించాలన్నారు. పంజాబ్ రాష్ట్రంలో 20శాతానికి ఎస్సీ రిజర్వేషన్ అక్కడి ప్రభుత్వం పెంచిందని తెలిపారు. దేశంలో బీజేపీ సర్కారు 2శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచినప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితులకు 20శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సమావేశంలో మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సురేశ్, రాములు, గోపాలకృష్ణ, సురేశ్, యాదన్న, రమేశ్, అరుణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ పెంచాలి..

మక్తల్, డిసెంబర్ 5 : రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20శాతానికి పెంచాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం మక్తల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

ఏసీబీ డీఎస్పీగా బాలకృష్ణ

మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అవినీతి నిరోధక శాఖ రేంజ్ డీఎస్పీగా సీహెచ్ బాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అవినీతి నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. ఎవరైనా లంచం అడిగితే సమాచారం ఇవ్వాలని కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మక్తల్, డిసెంబర్ 5 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి అనిల్ గౌడ్ అన్నారు. గురువారం జక్లేర్, గుడిగండ్ల ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రేపు ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీ జట్ల ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీ అండర్-14 జట్ల ఎంపికలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

దేవరకద్ర, డిసెంబర్ 5 : మండల కేంద్రంలో గురువారం స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద అయ్యప్ప మహాపడిపూజ భక్తిశ్రద్ధలతో గురుస్వామి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 5 : సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఉన్నతాధికారులు, ఎంఈవోలు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయిలో క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 7,8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10,12 మండల స్థాయి, 16,21 వరకు జిల్లాస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. 27 నుంచి, జనవరి 2 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఖోఖో, యోగా, కబడ్డీ, అథ్లెటిక్స్, బాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రెజ్లింగ్, ఫుట్‌బాల్, వాలీబాల్, చదరంగం, బేస్‌బాల్, నెట్‌బాల్, కిక్‌బాక్సింగ్, సైక్లింగ్, ఉషూ, జూడో, స్నూకర్ పోటీలు 20అంశాల్లో నిర్వహిస్తారన్నారు. గ్రామస్థాయి విజేతలు మండలస్థాయికి, మండలంలో గెలు పొందిన వారు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, డీఈవో ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

మాగనూర్ పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

మాగనూర్, డిసెంబర్ 5 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. గురువారం మాగనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ సరిగా ఉండాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై అశోక్‌బాబు, ఏఎస్సై మన్నన్, హెడ్ కానిస్టేబుల్ అరున్, ఉమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 : అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ స్కూల్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ఎస్పీ జానకి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమాజంలో పారదర్శకతను పెంపొందించేందుకు పౌరులంతా కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీబీ సీఐ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, లింగస్వామి, ఎంఈవో లక్ష్మణ్‌సింగ్, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ శంబు ప్రసాద్, బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సాధిస్తేనే ఉద్యోగాలు

- పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రకిరణ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 5 : విద్యార్థులు, యువత నైపుణ్యాభివృద్ధి సాధిస్తేనే ఉద్యోగాలు వస్తాయని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ సూచించారు. గురువారం పీజీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతోపాటు సామాజిక అంశాలు, వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పీయూ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, పీబీ సేల్స్ పోస్టులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. 26 మందిని ఎంపిక చేసిన బ్యాంక్ ప్రతినిధులు తుదిజాబితాను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకెరికి తెలియజేయునది ఏమనగా, Saddurla Narsimham S/o Saddurla Narayana, Aged 47 years, Occ: business R/o H.No. 1-9-160/2/2/a, Simhagiri, Mahabubnagar Dist., **Applicant / Borrower,** S.Narendra S/o Saddurla Narsimham, Aged 20 years, Occ: Student, R/o H.No.1-9-160/2/2/a, Simhagiri, Mahabubnagar Dist., **-Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ అప్పు విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులుగాని, అక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెమ్మట్లో ఆస్తిని పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:-
All that the part and parcel of residential house No. 1-9-160/2/2/A total extent 200 sq.yards. plot no.3 in sy.no. 996/AA, ward no.1,block no.9, RCC roof plinth area 611 sqfts., AC sheet plinth area 143.44 sq.fts., along with open place, situated within the limits of sanjaynagar vana gutta,Mahabubnagar Municipality.
Bounded by: East: 15 ft road, **West:** plot of others, **North:** H.No. 1-9-160/2/2 of Yadaiah. Road, **South:** 20ft road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

నేలను సంరక్షించుకుంటేనే అధిక దిగుబడులు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్

పాలమూరు, డిసెంబర్ 5 : భూసారాన్ని కాపాడుకోవడం ద్వారా దిగుబడులు అధికంగా సాధించవచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం దివిటిపల్లి రైతువేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు సుస్థిరమైన, సారవంతమైన నేలను అందించడానికి కృషి చేయాలన్నారు.

బాధ్యతగా ఉండాలి..

జడ్చర్ల, డిసెంబర్ 5 : నేల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని మండల వ్యవసాయాధికారి గోపినాథ్ రైతులకు సూచించారు. గురువారం ప్రపంచ మృతిక(నేల) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్ద ఆదిరాల, జడ్చర్ల, పోలేపల్లి, మల్లెబోయిన్‌పల్లి, కొండేడు, కోడ్గల్, గంగాపూర్, నసరుల్లాబాద్, ఆలూర్ గ్రామాల్లోని రైతువేదికల్లో ఆయా క్లస్టర్ల రైతులు మృత్తిక దినోత్సవంలో పాల్గొన్నారు.

రైతులు భూసారాన్ని తెలుసుకోవాలి

భూత్పూర్, డిసెంబర్ 5 : రైతులు భూసారాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా సాగు చేయాలని ఏడీఏ యశ్వంత్ రావు తెలిపారు. గురువారం మృత్తిక(నేల) దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతువేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మురళీధర్, ఏఈవో ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

సారవంతంగా ఉంటేనే దిగుబడి

మూసాపేట, డిసెంబర్ 5 : భూమి సారవంతంగా ఉంటేనే రైతులు ఏ పంట వేసినా అధిక దిగుబడి వస్తుందనిజడ్చర్ల భూసార పరీక్ష కేంద్రం ఏవో ప్రత్యూష, మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ సూచించారు. ప్